క్లుప్తంగా

సభ్యత్వ నమోదుకు అనూహ్య స్పందన



సభ్యత్వ నమోదు చేస్తున్న నాయకులు

గజ్వేల్: పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదుకు మంచి స్పందన లభిస్తోందని ఆ యూనియన్ గజ్వేల్ మండల శాఖ అధ్యక్షుడు ఊడెం వేమా రెడ్డి, ప్రధాన కార్యదర్శి లింగంగౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని పలు పాఠశాలల్లో సభ్యత్వ నమోదు చేపట్టారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో నిరంతరం పనిచేయడం వల్లే సభ్యత్వ నమోదు విజయవంతంగా సాగుతుందని చెప్పారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, నాయకులు హన్మంతరెడ్డి, కనకరాములు, శ్రీనివాస్, పోచయ్యగౌడ్, శ్రీనివాస్‌రావు, భాస్కర్, సత్యనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బీడీ కార్మికులకు జీవన భృతి కల్పించాలి



ఎంపీడీఓకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

దుబ్బాక: బీడీ కార్మికులందరికీ జీవన భృతి కల్పించాలని హిందూ మజ్దూర్ సభ జిల్లా బీడీ కార్మిక సంఘం అధ్యక్షుడు ఇదారి మల్లేశం డిమాండ్ చేశారు. సోమవారం దుబ్బాక మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఎదుట బీడీ కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపీడీఓ భాస్కరశర్మకు వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీడీ కార్మికుల సమస్యను పరిష్కరించకపోతే కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో హిందూ మజ్దూర్ సభ జిల్లా ఉపాధ్యక్షుడు మధు, కార్యదర్శి లక్ష్మణ్, మహిళ నాయకులు కౌసల్య, మీన, రేణుక, లలిత, కళ్యాణి, సారిక, పూజిత పాల్గొన్నారు.

అక్కన్నపేటలో కార్గో సేవలు

అక్కన్నపేట(హుస్నాబాద్): మండల కేంద్రంలో టీఎస్ ఆర్టీసీ ఆధ్వర్యంలో కార్గో సేవలను సోమవారం హుస్నాబాద్ బస్ డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు, కరీంనగర్ జిల్లా కార్గో సేవ ఇన్‌చార్జి సదాశివ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అత్యంత వేగం, సురక్షితంగా కార్గో సేవలను అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ సంజీవ్‌రెడ్డి, నాయకులు సంజీవ్, ఎల్లయ్య, ఆర్టీసీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

'వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే'

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సోమవారం సిద్దిపేటలో ఆయన మాట్లాడుతూ డబ్బులకు ఆశపడి కొందరు కాంగ్రెస్ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని ఆరోపించారు. పార్టీలు మారే వారిపై ప్రజలకు నమ్మకం పోయిందని అన్నారు. కాంగ్రెస్‌పై నమ్మకం ఉంచాలని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. కార్యక్రమంలో నంగునూరు మండలాధ్యక్షుడు శంకర్, పట్టణ ప్రధాన కార్యదర్శి మధు, యువజన పట్టణ అధ్యక్షుడు గయాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

రాఖీ పౌర్ణమికి ప్రత్యేక బస్సులు

సిద్దిపేటకమాన్, గజ్వేల్‌రూరల్: రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని ఈనెల 29 నుంచి సెప్టెంబర్ 1వ తేదీ వరకు వివిధ రూట్లలో అదనపు సర్వీసులు నడపనున్నట్టు సిద్దిపేట డిపో మేనేజర్ సుఖేందర్‌రెడ్డి సోమవారం తెలిపారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా వారి డిపో నుంచి 14 బస్సులు నడపనున్నట్టు డీఎం తెలిపారు. అలాగే జీపీపీ డిపో పరిధిలో ప్రత్యేక బస్సులు నడపనున్నట్టు ఆ డిపో మేనేజర్ సురేఖ పేర్కొన్నారు. ఆ నాలుగు రోజులు టీ–9, టీ–30 టికెట్లు నిలిపివేయనున్నట్టు చెప్పారు.

జీపీ భవన నిర్మాణంపై భిన్నాభిప్రాయాలు

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని మైసమ్మవాగు తండా పంచాయతీ భవన నిర్మాణానికి నిర్వహించిన స్థల ఎంపిక విషయం అగ్గిరాజుకుంటోంది. పంచాయతీ పరిధిలోని రంగన్నకుంట, మబ్బుకుంట తండావాసులు సోమవారం ఎంపీపీ మాలోతు లక్ష్మి, ఎంపీడీఓ కొప్పుల సత్యపాల్‌రెడ్డిని వేర్వేరుగా కలిసి వినతిపత్రాలను అందజేశారు. గ్రామస్తులందరికీ సౌకర్యంగా అందుబాటులో ఉన్నటువంటి రంగన్నకుంటలోని వాటర్ ట్యాంక్ వద్ద నూతన జీపీ భవన నిర్మాణం చేపట్టాలని కొందరు కోరారు. ఎంపీపీ, ఎంపీడీఓ మాట్లాడుతూ.. కలిసికట్టుగా నిర్ణయం తీసుకొని చెబితే అక్కడ ప్రారంభిస్తామని చెప్పారు.



గుబ్బడి గుట్టను చదును చేసిన దృశ్యం

గుట్టలను మింగేస్తున్నారు..!

అక్కన్నపేట(హుస్నాబాద్): ఖాళీ స్థలం కనిపిస్తే చాలు కబ్జా చేస్తున్నారు. గుట్టలు, ప్రభుత్వ, పోరంబోకు, అసైన్డ్, వాగు భూములను దర్జాగా ఆక్రమించేస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. మండలంలోని గుబ్బడి గుట్ట దాదాపు 40 ఎకరాల్లో ఉంటుంది. పెద్ద పెద్ద బండరాళ్లతో దట్టమైన అడవిని తలపిస్తుంది. అయితే ఇటీవల ఒకరిద్దరూ యంత్రాల సహాయంతో రాత్రికి రాత్రే గుట్టను చదును చేశారు. బండరాళ్లను, పెద్ద పెద్ద వృక్షాలను నేలమట్టం చేశారు. దాదాపు రెండెకరాలకు పైగా గుట్టను మింగేశారు. గౌరవెల్లి రిజర్వాయర్‌ను ఆనుకొని ఉండడంతో ఎకరం దాదాపు రూ. 45 లక్షల వరకు పలుకుతోంది. దీంతో అక్కడి రైతులు గుట్టపై కన్నేశారు. పలువురు రైతులు 100కు కాల్ చేయగా పోలీసులు కబ్జాకు గురవుతున్న గుట్టను పరిశీలించి పనులు నిలిపివేయించారు. అక్కడున్న వారిని గట్టిగా మందలించి వదిలేశారు. ఇదే విషయమై అక్కన్నపేట తహసీల్దార్ సంజీవ్‌కుమార్‌ను వివరణ కోరగా గుబ్బడి గుట్టను చదును చేస్తే కేసులు పెట్టాలని పోలీసులకు చెప్పామని తెలిపారు. వీఆర్‌ఏలు లేకపోవడంతో కబ్జాకు గురవుతున్న విషయాలు తెలియడం లేదని.. విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

యువతకు అండగా నిలుస్తా



యువకులకు లెర్నింగ్ లైసెన్స్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

• ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

చేర్యాల(సిద్దిపేట): యువతకు అండగా నిలుస్తానని.. త్వరలో జాబ్ మేళా ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తానని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలో నోమా ఫౌండేషన్‌ఆధ్వర్యంలో యువతకు లెర్నింగ్ లైసెన్స్‌లు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ఏర్పాటు అనంతరం జరిగిన ఎన్నికల్లో అప్పటి పీసీసీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్యను ఓడించి జనగామ ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించారని తెలిపారు. ఇటీవల మంత్రి హరీశ్‌రావు నియోజకవర్గాల వారీగా నిర్వహించిన సమీక్షలో జనగామ నియోజకవర్గం బాగుందని.. మెరుగుపడాలంటే యువతకు ఉచిత డ్రైవింగ్ లైసెన్స్‌లు అందించాలని సూచించారన్నారు. ఇప్పటివరకు 15 వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయని, అందులో 4 వేల లైసెన్స్‌లు జారీ చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు ముస్త్యాల బాల్‌నర్సయ్య, ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ సుంకరి మల్లేశంగౌడ్, వైస్ ఎంపీపీ నవీన్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ఎల్లారెడ్డి, మండలాల అధ్యక్షులు అనంతుల మల్లేశం, గీస బిక్షపతి, మంద యాదగిరి, మేక సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకం

అక్కన్నపేట(హుస్నాబాద్): ఎట్టకేలకు జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేసింది. ఇందులో భాగంగా మండలంలో 17 మంది పంచాయతీ కార్యదర్శులకు గానూ 13 మందిని రెగ్యులరైజ్ చేసింది. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ మాలోతు లక్ష్మి, ఎంపీడీఓ కొప్పుల సత్యపాల్‌రెడ్డి వారికి ఆర్డర్ కాపీలను అందజేశారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకం అన్నారు. కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీఓ ప్రభాకర్‌గౌడ్, కార్యాలయం సూపరింటెండెంట్ శంకరయ్య, మాజీ జెడ్పీటీసీ సభ్యులు మాలోతు భీలునాయక్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



కార్యదర్శులకు ఆర్డర్ కాపీలను అందజేస్తున్న ఎంపీపీ లక్ష్మి

కండ్లకలకపై అవగాహన

సిద్దిపేట ఎడ్యుకేషన్: సిద్దిపేటలోని ప్రభుత్వ డిగ్రీ బయో టెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మదన్‌కుమార్ పర్యవేక్షణలో 50 మంది విద్యార్థులకు కండ్లకలకపై సర్వే నిర్వహించి అవగాహన కల్పించారు. సిద్దిపేట పరిసర ప్రాంతాలలో 169 మంది మహిళలు, 151 మంది పురుషులకు సర్వే నిర్వహించి సమాచారాన్ని సేకరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ హుస్సేన్, మధుసూదన్, గోపాల సుదర్శనం పాల్గొన్నారు.

హక్కుల సాధనకు ఉద్యమిద్దాం

సిద్దిపేటజోన్: హక్కుల సాధనకు భవిష్యత్‌లో ఉద్యమాలు చేద్దామని అఖిల భారత బీడీ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో కార్మికుల పక్షాన ఉండే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాజిరెడ్డి, నాయకులు కొండల్‌రెడ్డి, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌పై హర్షం

గజ్వేల్‌రూరల్: కాంగ్రెస్ పార్టీ దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్‌ఖాన్ పేర్కొన్నారు. ఇటీవల చేవెళ్లలో జరిగిన సభలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ప్రకటన చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం గజ్వేల్‌లో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జునఖర్గే, సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, డిప్యూటీ సీఎం దామోదర రాజనర్సింహ హయాంలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని గుర్తు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుదర్శన్, ఎక్బాల్, గణేష్, జమీల్‌బేగ్, సమీర్, బాలు, బాలాగౌడ్, రిజ్వాన్, సత్యంగౌడ్, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.



ఖర్గే, సోనియా, రాహుల్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

చట్టసభల్లో అవకాశమిచ్చిన పార్టీలకే మద్దతు



మాట్లాడుతున్న ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యాదగిరి

కొండపాక(గజ్వేల్): చట్టసభల్లో అవకాశం కల్పించిన పార్టీలకే మద్దతు ఉంటుందని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొట్టాల యాదగిరి పేర్కొన్నారు. మండల పరిధిలోని బందారంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు జిల్ల రాజు ఆధ్వర్యంలో సోమవారం మహాసభ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు నీల వెంకటేష్, అంజయ్య, రాగుల నర్సింలు, మైలారం శ్రీనివాస్, కొండల్, చింతల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి

గజ్వేల్‌రూరల్: నాణ్యతా ప్రమాణాలు పాటించే వస్తువులకే విలువ ఎక్కువగా ఉంటుందని గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పీవీ ఉమాశశి పేర్కొన్నారు. పట్టణంలోని బాలికల ఎడ్యుకేషన్ హబ్‌లో గల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో స్టాండర్డ్ క్లబ్ మెంటార్, అధ్యాపకురాలు డాక్టర్ ఉమారాణి పర్యవేక్షణలో సోమవారం విద్యార్థులకు ఐఎస్ఐ వారు నాణ్యత–భద్రత–విశ్వసనీయత అనే అంశంపై అవగాహన సదస్సుతో పాటు వివిధ రకాల పోటీలను నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఏదైనా వస్తువు కొనుగోలు చేసినప్పుడు ఐఎస్ఐ మార్కును గుర్తించాలని సూచించారు. ఈసందర్భంగా విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం భారతీయ ప్రమాణాల బ్యూరో శాస్త్రవేత్త దిలీప్ చత్తర్, అంబురాథోడ్ విద్యార్థులకు ఐఎస్ఐ గుర్తుపై అవగాహన కల్పించారు.



ప్రశంసపత్రాలతో విద్యార్థులు

'న్యాయం చేయండి'

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని రామవరం గ్రామానికి చెందిన లింగాల బాబుకు ప్రభుత్వం 2014లో ఎకరం భూమి ఇచ్చి పట్టాను అందజేసింది. అప్పటి నుంచి సాగు చేసుకుంటున్న భూమిని ఇటీవల గ్రామంలోని కొంతమంది తనకు తెలియకుండా అమ్మేశారంటూ బాధితుడు సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

రెవెన్యూ డివిజన్ సాధనే ధ్యేయం

చేర్యాల(సిద్దిపేట): చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం అంబేద్కర్ విగ్రహం వద్ద రెవెన్యూ డివిజన్ సాధన జేఏసీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష ప్రారంభించారు. ఈసందర్భంగా జేఏసీ చైర్మన్ చక్రధర్ మాట్లాడుతూ.. ఈ ప్రాంతం అనేక ఉద్యమాలకు కేంద్రంగా నిలిచిందన్నారు. గత కొన్నేళ్లుగా జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తున్నా డివిజన్ ప్రకటన చేయకపోవడం సరికాదన్నారు. నిరాహార దీక్షలకు అన్ని వర్గాలు మద్దతు తెలపాలని కోరారు. కార్యక్రమంలో జేఏసీ ప్రతినిధులు ఒగ్గు రాజు, బీరన్న, బందిగ రాకేష్, రామగల్ల నరేష్, పాకాల ఇసాక్, రమేష్, మహ్మద్ నవాజ్, బండ్ల సూర్యం పాల్గొన్నారు.



దీక్షలో జేఏసీ ప్రతినిధులు

దుబ్బాకను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి

దుబ్బాకటౌన్: నియోజకవర్గ కేంద్రమైన దుబ్బాకను రెవెన్యూ డివిజన్‌గా ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని దుబ్బాక డెవలప్‌మెంట్ ఫోరం అధ్యక్షుడు మాడబోయిన శ్రీకాంత్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని వైశ్యభవన్‌లో వ్యాపారులు, వివిధ సంఘాల నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్తగా రామాయంపేట, పటాన్‌చెరును రెవెన్యూ డివిజన్‌లుగా ప్రకటించి దుబ్బాకను విస్మరించడం సరికాదన్నారు. ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే రఘునందన్‌రావు వెంటనే రెవెన్యూ డివిజన్ కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. త్వరలోనే కార్యాచరణ రూపొందించుకొని ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. సమావేశంలో డివిజన్ సాధన సమితి బాధ్యులు చింత సంతోష్, రేపాక భానుచందర్‌రెడ్డి, దుబ్బాక పద్మశాలి సమాజం అధ్యక్షుడు గాజుల తిరుపతి, రాజేష్, రాంరెడ్డి, నరేష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

ప్రజలకు అందుబాటులో ఉండండి

అక్కన్నపేట(హుస్నాబాద్): మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో సోమవారం ఎంపీపీ మాలోతు లక్ష్మి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చుట్టూ ప్రహరీ నిర్మాణానికి తీర్మానం చేశారు. ఆరోగ్య కేంద్రంలో మరమ్మతుల కోసం సుమారు రూ. 10 లక్షలు మంజూరు కాంట్రాక్టర్ సకాలంలో పనులు చేయకపోవడంపై మండిపడ్డారు. సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. గ్రామాల్లో ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తల మధ్య సమన్వయ లోపం ఉందని, ఆరోగ్య ఉపకేంద్రాల్లో ఏఎన్ఎంలు, ఆశకార్యకర్తలు అందుబాటులో ఉండడం లేదని మల్లంపల్లి సర్పంచ్ మార్క తిరుపతి అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఎంపీపీ మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్యసేవలను అందించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ సౌమ్య, డాక్టర్ రమ్య, సర్పంచ్‌లు, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు భీలునాయక్, పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ లక్ష్మి

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

బెజ్జంకి(సిద్దిపేట): విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి కనబరిచి ఉన్నతంగా ఎదగాలని ఎంఈఓ పావని సూచించారు. బెజ్జంకిలో సోమవారం ఎస్‌జీఎఫ్ క్రీడలను సర్పంచ్ మంజులతో కలిసి ప్రారంభించారు. అనంతరం బాలికల అండర్ 14, అండర్ 17 విభాగాల్లో కబడ్డీ, కోకో, వాలీబాల్, అథ్లెటిక్స్ నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎంలు రమేష్, నాగయ్య, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



కబడ్డీ ఆడుతున్న సర్పంచ్ మంజుల

మహిళల రక్షణకు ప్రత్యేక చట్టాలు

బెజ్జంకి(సిద్దిపేట): మహిళలు, బాలికల రక్షణకు రాష్ట్రంలో ప్రత్యేక చట్టాలున్నాయని సిద్దిపేట రూరల్ సీఐ చేరాలు తెలిపారు. మండలంలోని వడ్లూరు బేగంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం మహిళా చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు, బ్యాడ్ టచ్, ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా పరిణామాలను వివరించారు. మహిళలు, బాలికలు ఇబ్బందులకు గురైనప్పుడు ఆందోళన చెందకుండా 100కు లేదా షీటీం వాట్సాప్ నంబర్ 8712667434, స్నేహలత మహిళా సపోర్టు సెంటర్ 9494639498కి డయల్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ నరేందర్‌రెడ్డి, సర్పంచ్ సంజీవరెడ్డి, హెచ్ఎం, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీఐ చేరాలు

సంక్షిప్త వార్తలు

◆ **తీరిన నీటి సమస్య**

దుబ్బాక: దుబ్బాక మున్సిపల్ పరిధిలోని చెల్లాపూర్ 2వ వార్డు అంబేద్కర్ కాలనీలో ప్రజలకు మిషన్ భగీరథ నీరు రాని రోజుల్లో నీటి సమస్య తలెత్తుతుంది. విషయం తెలుసుకున్న కౌన్సిలర్ దేవలక్ష్మీ సంజీవరెడ్డి స్పందించి ప్రభుత్వం నుంచి బోరు మోటర్ మంజూరు చేసేలా కృషి చేసి సోమవారం ప్రారంభించారు.

◆ **ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలి**

మర్కూక్(గజ్వేల్): ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతి చేపట్టాలని పీఆర్టీయూ మండలాధ్యక్షుడు రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో పీఆర్టీయూ సభ్యత్వ నమోదు చేపట్టారు.

◆ **సమాన పనికి సమాన వేతనం చెల్లించండి**

సిద్దిపేటకమాన్: సమాన పనికి సమాన వేతనం కల్పించాలని, తమ పెండింగ్ వేతనాలు చెల్లించాలని 104 కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు రచ్చ రవీందర్ కోరారు. 104 కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్నారు. అనంతరం డీఎంహెచ్ఓ కాశీనాథ్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాజేశ్వర్, ధనుజ, శ్రీధర్, మల్లేశం, ఆంజనేయులు, ప్రభాకర్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

◆ **క్రీడలు ప్రారంభం**

చేర్యాల(సిద్దిపేట): స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రీడా పోటీలను సోమవారం పట్టణ కేంద్రంలోని ప్రజెంటేషన్ స్కూల్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపరాణి ప్రారంభించారు. గెలుపొందిన వారిని జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ మొగుళ్ల నర్సింహారెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

◆ **ఆనంద్ భాస్కర్ వ్యాఖ్యలు సరికాదు**

మద్దూరు(హుస్నాబాద్): నాతోనే బైరాన్‌పల్లి చరిత్ర రాష్ట్రంలో అందరికీ తెలిసిందని మాజీ ఎంపీ రాపోలు భాస్కర్ అనడం సరికాదని బైరాన్‌పల్లి యువకులు అన్నారు. సోమవారం దూళ్మిట్ట మండల పరిధిలోని బైరాన్‌పల్లిలో వారు మాట్లాడుతూ.. తమ గ్రామ చరిత్ర 1948 నుంచే నాటి ఉమ్మడి నిజాం ప్రాంతంలో తెలుసని యువకులు విమర్శించారు.

◆ **విద్యాసంస్థల బంద్‌కు సహకరించండి**

చేర్యాల(సిద్దిపేట): చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం సెప్టెంబర్ 2వ తేదీన చేపట్టనున్న విద్యా సంస్థల బంద్‌కు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు సహకరించాలని జేఏసీ ప్రతినిధులు పిలుపునిచ్చారు. సోమవారం పట్టణ కేంద్రంలోని ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎంలకు జేఏసీ ఆధ్వర్యంలో విజ్ఞాపన పత్రాలు అందజేశారు.

◆ **ఎమ్మెల్యేకు వినతి**

చేర్యాల(సిద్దిపేట): పోతిరెడ్డిపల్లి–పెద్దిరాజుపేట గ్రామాల మధ్య బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, అలాగే గౌరెల కాపరుల సొసైటీ ఎన్నిక నిర్వహించేలా అధికారులకు సూచించాలని సీపీఐ నాయకులు భూమయ్య, భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి వినతిపత్రం అందించారు.

◆ **ఎస్‌జీఎఫ్ స్కూల్ గేమ్స్ ప్రారంభం**



కోహెడ(హుస్నాబాద్): ఎస్‌జీఎఫ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండలస్థాయి క్రీడలను ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఆవరణలో ఎంపీపీ కొక్కుల కీర్తి ప్రారంభించారు. చదువుతో పాటు క్రీడలతో మంచి భవిష్యత్ ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ పావని, ప్రిన్సిపాల్ చలపతి, హెచ్ఎం ప్రభాకర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, వేణుకుమార్ పాల్గొన్నారు.

◆ **కోమటి చెరువు వద్ద శ్రమదానం**

సిద్దిపేటజోన్: కోమటి చెరువు వద్ద సోమవారం శ్రమదానం నిర్వహించారు. డ్రోన్ షో సందర్భంగా పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు. సోమవారం ప్లాస్టిక్ బాటిల్స్, కవర్లు, చెత్త చెదారం ఏరి వేసి పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో ఆనంద్, కన్నయ్య, చంద్రశేఖర్, బాల సుందరం, నర్సింహారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

◆ **నూతన నియామకం**

బెజ్జంకి(సిద్దిపేట): మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన చిలువేరి శ్రీనివాస్‌రెడ్డిని కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినట్టు ఆసంఘం రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తన నియామకానికి సహకరించిన సిద్దిపేట, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నర్సారెడ్డి, సత్యనారాయణ, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌కు శ్రీనివాస్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

◆ **దరఖాస్తుల ఆహ్వానం**

మద్దూరు(హుస్నాబాద్): మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 6, 7, 8, 9, తరగతులలో ఖాళీ సీట్ల భర్తీకి నిర్వహించనున్న ప్రవేశ పరీక్షకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ గుమ్మడి రాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు 8985067580, 7382797505 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

◆ **స్పాట్ అడ్మిషన్లు**

కొండపాక(గజ్వేల్): మండల కేంద్రమైన తెలంగాణా సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాల (జగదేవ్‌పూర్‌కు చెందిన)లో ఇంటర్ వృత్తి విద్యా కోర్సు (ఫ్యాషన్ డిజైనింగ్ సీజీటీ)లో ఖాళీగా ఉన్న సీట్లతో పాటు బైపీసీలో ఖాళీగా ఉన్న సీట్లకు మంగళవారం స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపాల్ ప్రియదర్శిని తెలిపారు. మరింత సమాచారం కోసం 8919432377 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

◆ **సమస్యల పరిష్కారానికి కృషి**

నంగునూరు(సిద్దిపేట): దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెస్పీ నాయకుడు కొమిలి మల్లేశం అన్నారు. వికలాంగుల పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవం సోమవారం నంగునూరులో నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు తార, కందికట్ల రాజు, కనకయ్య, భూమయ్య, రమేష్, పోచయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.